క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని సత్తార్ సాల ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు అడవిదేవులపల్లి, ఉల్సాయిపాలెం, ముదిమాణిక్యం, గోనియాతం, చాంప్లాతండ, వస్త్రంతండ, జిల కరకుంటతండ, వీర్లపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటున్నందున గృహాలు, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలని కోరారు.

మల్టీపర్పస్ వర్కర్‌కు ఆర్థిక సాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ పగిడిమర్రి పరుశురాం కొంత కాలంగా డెంగీ జ్వరంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అల్వాల మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు కూడా వసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సైదులు, జానీపాషా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు క్లియో విద్యార్థులు ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లో ఈ నెల 16న జరిగే క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్‌కు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఐదుగురు క్లియో క్రీడాకారులు ఎంపికయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి క్లియో క్రీడాకారులు కె. శివకుమార్, సీహెచ్ శ్రవణ్, ఎం. శ్రీకర్, ఎం. రామ్‌చరణ్‌తేజ్, యశ్వంత్‌లు ఎంపికైనట్లు క్లియో సంస్థ అధినేత రామకృష్ణ శనివారం విలేకరులు తెలిపారు. అనంతరం ఎంపికైనా విద్యార్థులను ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేశారు. క్లియో స్పోర్ట్స్‌క్రికెట్ కోచ్‌లు వెంకన్న, రాజులను ప్రత్యేకంగా అభినందించారు.

రిటైర్డ్ హోంగార్డుకు సత్కారం


హోంగార్డు సీతారాములును సత్కరిస్తున్న ఎస్పీ శరత్‌చంద్రపవార్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హోంగార్డు మీసాల సీతారాములు శనివారం 33ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకొని నల్లగొండ ఎస్పీ కార్యాలయంలో పదవి వీరమణ పొందారు. ఈ హోంగార్డు సీతారాములును శాలువాలతో ఘనంగా ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఏఎస్పీ రాములునాయక్‌లు సత్కరించారు. అనంతరం హోంగార్డు స్వగ్రామం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మలచెరువుకు ప్రభుత్వ వాహనంలో తన ఇంటి వద్దకు పంపించారు. హోంగార్డును ప్రభుత్వ వాహనంలో ఇంటికి పంపించడంపై పలువురు పోలీస్ శాఖను అభినందించారు.

గురుకులంలో ఫుడ్ ఫెస్టివల్


ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థినులు

దేవరకొండ : మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కళాశాల బీకాం విద్యార్థినులు, అధ్యాపకులు ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల రుచికరమైన వంటలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శివ జ్యోతి నగర్ కాలనీ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు యాప్ ఫ్యాషన్స్ యజమాని యాదగిరి ఆధ్వర్యంలో శనివారం టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, మల్లేష్, సురేష్, రాజేష్, సీతారాం, సాయి, గురువారెడ్డి, మధు, శేఖర్‌రెడ్డి, శివకుమార్, వేణుగోపాల్ రెడ్డి, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

కొండమల్లేపల్లి : హిందీ భాషా దినోత్సవాన్ని శనివారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, పాటలు, నాటికాలు, డ్యాన్స్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. భారత దేశ చిత్రపటం ఆకృతిలో విద్యార్థులు కూర్చొని హిందీ దివస్ గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్. నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీ సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తుంది

నాగార్జునసాగర్ : హిందీ దేశ సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తుందదని గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ రాజశేఖర్ అన్నారు. హిందీ ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ గాయత్రి,హిందీ ఉపాధ్యాయురాలు నూర్జాహన్,రషీదా తదితరులు పాల్గొన్నారు.

రాజన్నగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

త్రిపురారం : నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు ఆర్.గణేష్‌ను పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీవెంకట్, తోటి ఉపాధ్యాయులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీవెంకట్ మాట్లాడుతూ.. పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లేకపోయినప్పటికీ సెకండరీ గ్రేడ్ టీచర్ గణేష్ కష్టపడి హిందీ నేర్చుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీదర్, లీలా కుమారి, సైదులు రావు, గౌతమ్, సుబ్బలక్ష్మి, రమాదేవి, సింహాద్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


చింతపల్లి : వెంకటంపేటలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

చింతపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హిందీ భాష పండితుడు మాట్లాడుతూ విద్యార్థులకు, హిందీ భాష ప్రాముఖ్యతపై సమగ్రంగా వివరించారు. దేశంలో 70శాతం మంది ప్రజలు హిందీ భాష మాట్లాడతారన్నారు. జాతీయ భాష హిందీపై శ్రద్ధ చూపి, నేర్చుకున్న వారు దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా తమ భావాలను తెలియజేయవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, ఎర్ర శ్రీరాములు, బి.శ్రీరాములు, పాల్వాయి వాసుదేవరెడ్డి, విష్ణుకాంత, చందులాల్, తదితరులు పాల్గొన్నారు.


త్రిపురారం : రాజన్నగూడెంలో హిందీ పండితుడిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు


కొండమల్లేపల్లి : జెడ్పీహెచ్‌ఎస్‌లో భారత దేశ చిత్రపటం ఆకృతిలో విద్యార్థులు

డయల్ 100కు కాల్ చేయండి

మిర్యాలగూడ అర్బన్ : స్కూళ్లు, కళాశాలల వద్ద, రోడ్డుపై గాని ఎవరైనా ఆకతాయిలు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే డయల్ 100కు కాల్ చేసి సమాచారం అదించాలని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టిస్తామని షీటీం ఏఎస్ఐ షరీఫ్ అన్నారు. శనివారం పటంటణంలోని రవీంద్రనగర్‌లో గల రవీంద్రభారతి హైస్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్న తనం నుంచే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో చదవాలని సూచించారు. అనంతరం సైబర్ నేరాలు, మహిళలకు ఉన్న ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మధుసూధన్‌రెడ్డి, రమాదేవి, వెంకట్‌రెడ్డి, రవికుమార్, లలిత, పద్మ, విజయలక్ష్మి, స్వరాజ్యం, దీపిక, అనిత, జ్యోతి శృతి, సునీత పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి


ఎంఎస్ఓ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీస్తూ, విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల నోడల్ అధికారి కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో చదివిస్తూ, రాయిస్తూ సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఎంఎస్‌ఓను పాఠశాల ఉపాధాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణోతు సక్రు నాయక్, ఉపాధ్యాయులు జానీపాషా, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, రామాంజిరెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

హాలియా : విద్యార్థులు కష్టపడి చదివితే లక్ష్యం సాధించవచ్చని పల్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పల్‌రెడ్డి నరసింహారెడ్డి అన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ ప్రతిభ పరీక్షల మెటీరియల్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక, వస్తు రూపేణా సాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. హాలియా ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుకు దాత పల్‌రెడ్డి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, సైదులు, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, సైదిరెడ్డి, అరవింద్‌కుమార్, నోవా, నాగేశ్వరరావు, అక్కయ్యబాబు, శకుంతల, పార్వతమ్మ, రవీందర్ షాబుద్దీన్, కల్పలత, వెంకట్రామ్‌రెడ్డి, కృష్ణవేణి, అంజయ్య, రవి, శ్రీదేవి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


హాలియా : విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తోంది


సాయుధ పోరాట వారోత్సవాల్లో మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం సీపీఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్థూపాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీ పాత్రే లేదని విమర్శించారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్ర ప్రభుత్వం కపట నాటకం ఆడుతుందన్నారు. సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తామ నడం అర్థరహితమన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నర్సింహ, రమావత్ అంజయ్య నాయక్, బొడ్డుపల్లి వెంకటరమణ,దేప సుదర్శన్‌రెడ్డి,నూనె రామస్వామి, ఎండీ. మైనోద్దీన్, తూం బుచ్చిరెడ్డి, కనకాచారి, బొల్లె శైలేష్, పాల్గొన్నారు.

ఏచూరి మరణం విద్యార్థి లోకానికి తీరని లోటు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం విద్యార్థిలోకానికి తీరని లోటు అని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జానీ, గోపి, బ్రహ్మి,నవీన్ రెడ్డి, గౌతమ్, సిరి, మనీషా, రోజా పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తీరని లయా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాస్, ఆర్.సత్యనారాయణ, కేశవులు, ఆంజనేయులు,వెంకటయ్య, మహేష్ పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చిత్రలేఖనం పోటీలో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : మారుతి ఆర్ట్స్ అకాడమి–గుజరాత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ ఆలిండియా చిత్రలేఖనం పోటీలో పట్టణంలోని శాస్త్ర స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి.సింధూ, డ్రాయింగ్ మాస్టర్ యినుగుర్తి విజయ్‌కుమార్‌లు శనివారం విలేకరులకు తెలిపారు. శాస్త్ర స్కూల్ నుంచి 3వ తరగతి చదువుతున్న ఆర్ డార్మిక్, ఆరో తరగతి చదువుతున్న ఆర్. జశ్వంత్, ఏడో తరగతి చదువుతున్న కె. శశిప్రియ, మహిధర్, నిహాల్ కృష్ణ, డి. తనూజ్‌లకు మెరిట్ సర్టిఫికెట్లు రాగా 9వ తరగతి చదువుతున్న సంహిత వేసిన చిత్రానికి బంగారు పథకం లభించింది. ప్రతిభాను కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఎం. చంద్రశేఖర్‌రెడ్డి, కరస్పాండెంట్ పాశం శ్రీధర్‌రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

ఫారెస్ట్ భూముల సర్వే త్వరలో పూర్తి


సర్వే చేస్తున్న అధికారులు

చందంపేట : మండలంలో ఫారెస్ట్ భూములు సర్వే చేయడం త్వరలోనే పూర్తికానుందని ఇరిగేషన్ శాఖ సీఈ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని డిండి బ్యాలెన్స్ రిజర్వాయర్ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలోనే సర్వే పూర్తి కానుందని తెలిపారు. ఆయన డీఈ చక్రపాణి, జేఈ మహేందర్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని 19వ వార్డు ముత్తిరెడ్డికుంటలో శనివారం వినాయక ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ నాయకులు యర్రమళ్ల దినేష్ సహకారంతో మహాఅన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ సంజాత నవాబు, వెంకటేష్ యాదవ్–అనూష, రాంబాబు, ధనమ్మ, లింగయ్య పూజలు నిర్వహించారు.

త్రిపురారం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిడమనూరు, త్రిపురారం మండలాల వ్యాప్తంగా గ్రామాల్లో గణేశ్ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల భక్తులు అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షేక్ దస్తగిరి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండపాల వద్ద పూజలు, అన్నదానం

మిర్యాలగూడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతుతండాలో శనివారం వినాయక మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో హిల్‌కాలనీలోగల 5వ వార్డులో వినాయకుడి వద్ద బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేశ్‌జీ, సీఐ బీసన్న, ఎస్ఐ సంపత్, మాజీ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, దిలీప్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

హాలియా : పట్టణంలోని పలు వీధుల్లో నిర్వహిస్తున్న గణేష్ నవ రాత్రోత్సవాల్లో భాగంగా శనివారం సాగర్ రోడ్డులోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ సతీష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో అన్నదాన కార్యక్రమాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ ప్రారంభించారు.


మిర్యాలగూడ : జంకుతండాలో పూజలు చేస్తున్న మహిళలు


తిపురారం : సాగర్ రోడ్డులో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ ప్రసాద్


తిపురారం : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు


నాగార్జునసాగర్ : వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న బుసిరెడ్డి పా ండురంగారెడ్డి, కౌన్సిలర్లు


మిర్యాలగూడ టౌన్ : ముత్తిరెడ్డికుంటలో..

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

గుర్రంపోడు : పీఆర్‌టీయూ గుర్రంపోడు మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ గౌస్ మొహినుద్దీన్, కార్యదర్శిగా వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు సంఘ నాయకులు, పీఆర్‌టీయూ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీవీఎస్ ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాశం నారాయణ రెడ్డి, భిక్షంగౌడ్, జాన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.


గౌస్‌మొయినుద్దీన్, అధ్యక్షుడు


మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి

బాధిత కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని నెల్లికల్లు గ్రామానికి చెందిన చెన్నబోయిన వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట తాజా మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, పమ్మి జనార్దన్‌రెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, నితిన్, లింగస్వామి, కోటేష్, శివానందరెడ్డి, సక్రు నాయక్, శివానందరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీను, కాశయ్య, సంతోష్‌రెడ్డి, రతన్‌సింగ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం


గుర్రంపోడు : వీడ్కోలు సన్మానం పొందిన మోడల్ స్కూల్ అధ్యాపకులు

గుర్రంపోడు : 12ఏళ్లకు మూకుమ్మడిగా బదిలీపై వెళ్తుతున్న మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ అధ్యాపక బృందానికి శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, పాఠశాల విద్యార్థులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ మాట్లాడుతూ ఎట్టకేలకు ఎన్నో పోరాటాల అనంతరం అధ్యాపకుల బదిలీలు జరగడం వారి జీవితాల్లో సంతోషాలు నింపినా ఏళ్ల తరబడి వారికి విద్యార్థుల్తో, గ్రామస్తులతో ఉన్న అనుబంధం తమకు మాత్రం బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మోపూరి యాదగిరిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎ. అపర్ణ, అధ్యాపకులు సీతారామరాజు, శ్రీనివాస్, కరుణాకర్, ఏడుకొండలు, శ్రీనివాస్‌గౌడ్, లింగస్వామి, మాధవి, సత్యనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


పెద్దఅడిశర్లపల్లి : ప్రిన్సిపాల్ మల్లేశ్‌కు వీడ్కోలు చెబుతున్న విద్యార్థులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాల, కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు శనివారం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు. గత పుష్కర కాలం నుంచి ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు వెళ్తుంటడంతో విద్యార్థులు కంటతడి పెట్టడంతో ఉపాధ్యాయులు ఒకింత ఆవేదనకు గురయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లేశ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

త్రిపురారం : నిడమనూరు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. శనివారం స్థానికులు తెలిపన వివరాల ప్రకారం ఈ నెల 9వ తేదిన నిడమనూరు మండల కేంద్రంలో నవ్య బుక్ స్టాల్ సమీపంలో గ్రామానికి చెందిన బీమయ్య (55) రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ వైపు నుంచి హాలియా వెళ్తున్న డీసీఎం ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. దీంతో బీమయ్యకు తీవ్రంగా గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్‌లో గాంధీ ఆస్పతికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీమయ్య మృతి చెందాడు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

మిర్యాలగూడ : మండలంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన రాయుడులక్ష్మి అనే నిరుపేద మహిళ తీవ్ర అనారోగ్యానికి గురైంది. శనివారం వైద్య ఖర్చుల నిమిత్తం భోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ భోగవెల్లి వెంకటరమణచౌదరి బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో అనారోగ్యానికి గురైన మల్లవరపు సత్యనారాయణ వైద్య ఖర్చుల కోసం రూ.10వేలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు వెంకరమణ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

చందంపేట : మండలలలోని ముర్పునూతల గ్రామానికి చెందిన నాగిళ్ల వెంకటయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు మోహిత్ కొన్ని నెలలుగా క్యాన్సర్‌తో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎల్‌కెఆర్(లోకసాని కృష్ణారెడ్డి ఫౌండేషన్) తరపున లోకసాని నవీన్‌రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలను ఆర్థికసాయంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల కిరణ్, బొల్లు రామకృష్ణ, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


చందంపేట : ఆర్థికసాయం అందజేస్తున్న ఎల్‌కేఆర్ ఫౌండేషన్ సభ్యులు

దాతల సహకారం అభినందనీయం


పుస్తకాలను చూపుతున్న ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ : పట్టణంలో అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. విజ్ఞాన ప్రచురణలు– నెల్లూరు అనే స్వచ్ఛంద సంస్థ రూ.38వేల విలువగల 365 లైబ్రరీ పుస్తకాలను శుక్రవారం పాఠశాలకు బహూకరించింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఒక పిరియడ్‌ను లైబ్రరీలో పుస్తకాలు చదివేందుకు కేటాయించి వారికి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలన్నారు. కలెక్టర్ చొరవతో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు అన్ని వసతులు సమకూర్చి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థినులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామ న్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు మరింత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విజయకుమారి, పాల్గొన్నారు.